
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 2 నవంబర్ 2025
5
చిత్తూరు



వృథా అవుతున్న నీ(వా)రు

- పూడిన వంక కాలువలు
- కుక్కలపల్లి చెరువుకు చేరని వర్షపు నీరు
- 1000 ఎకరాలకు అందని సాగునీరు
- పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు
- చర్యలు తీసుకోవాలంటున్న రైతులు




కుక్కలపల్లి చెరువుకు పూర్తిస్థాయిలో నీరు వెళ్లకుండా బోసిపోయిన దృశ్యం

ప్రజాశక్తి- యాదమరి

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతివర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టాలని, అవకాశమున్న చోటంత ఆ నీటిని చెరువులకు నింపి తద్వారా చెరువు ఆయకట్టు రైతులకు సాగు తాగునీటి సౌకర్యం కల్పించి ఏడాదికి రెండు పంటలు పండించాలని చెబుతునానరు. ఆ దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి ఆశయానికి యాదమరి మండల ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో మండలంలోని 100 ఎకరాల విస్తీర్ణం ఉన్న కుక్కలపల్లి చెరువుకు నీరు వెళ్లకుండా బోసిపోతోంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో చెరువులు, వాగులు, వంకలు, పూర్తిగా నిండి మొరవలు పారుతున్నారు. ఈ నీరంతా తమిళనాడు సరిహద్దు నుండి వచ్చే నీవానదిలో కలుస్తున్నాయి.

యాదమరి మండలంలో మొత్తంగా 59 చెరువులు ఉన్నాయి. అందులో 100 ఎకరాలు పైగా గూటాలవంక, నుంజర్ల ప్రాజెక్టు, కుక్కలపల్లి చెరువు మూడు చెరువుల ఆయకట్టు సాగులో ఉన్నాయి. మండలం మొత్తంలో 59 చెరువుల్లో 29 చెరువులు పూర్తిస్థాయిలో నిండి మొరవలు పోతున్నాయి. ఇందులో 13 చెరువుల 70శాతం నిండాయి. మిగిలిన చెరువులు 50శాతం నిండుతూ వస్తున్నాయి. ఇందులో కుక్కలపల్లి చెరువు విస్తీర్ణం 100 ఎకరాలు పైగా ఉంది. దీని కింద ఆయకట్టు రైతుల భూములు వెయ్యి ఎకరాలు ఉంది. ఈ చెరువు పూర్తి స్థాయిలో నిండితే రెండు సంవత్సరాల పాటు ఆయకట్టు రైతులకు సాగునీటికి, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. సంవత్సరానికి రెండు రకాల పంటలు పండేందుకు అవకాశం ఉంటుంది. చెరువు చుట్టుపక్కల గ్రామాల్లోని అన్ని బావులు బోర్లలో భూగర్భ జలాలు పెరిగి తాగునీరు సమస్య పరిష్కారం అవుతుంది. అయితే మండలంలోని కుక్కలపల్లి చెరువుకు నీవా నది నుండి నీరు వెళ్లే ప్రధాన కాలువలు పూడిపోవడంతో నీరు వచ్చే మార్గం లేక గత 15 రోజులుగా నీవా నది జలాలు వృధాగా పోతున్నాయి. ఈ కాలువలో పూడిక తీసినట్లయితే నీవా నది వంక పెరియంబాడీ, పెరుమాలపల్లి వద్ద నుండి వచ్చే వంక కాలువలను పూడిక తీస్తే పూలకండిగ చెరువు, దాని ద్వారా కన్యకాపురం టెంకాయ చెట్టు ఊరు అక్కడనుండి కోనపల్లి గ్రామం, నుండి కాలువల ద్వారా కమ్మరాయుని గ్రామం వెనుక నుండి కుక్కలపల్లి చెరువుకు నీరు చేరుతుంది. ఈ కాలువలు పాక్షికంగా పూడిపోవడంతో నీరు కుక్కలపల్లి చెరువుకు చేరడం లేదు. మరో కాలువ మోర్దానపల్లి- వొడ్డుకుంట దగ్గర నుండి ముత్తరపల్లి చెరువుకు చేరుతుంది. అక్కడి నుండి కుక్కలపల్లి చెరువు మీదుగా వచ్చే వాగు వంక ద్వారా నీరు చెరువు చేరాల్సి ఉంది. ఈ పూడికను ఇరిగేషన్ శాఖ అధికారులు తీసినట్టైతే 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కుక్కలపల్లి చెరువు పూర్తిస్థాయిలో నిండుతుందని చెరువు ఆయకట్టు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి ఇరిగేషన్‌శాఖ అధికారులు స్పందించి వృథాగా పోతున్న నీవానది జలాలను కుక్కలపల్లి చెరువుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



చెరువుకు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోండి

- సుబ్రహ్మణ్యం, ఆయకట్టు రైతు, కుక్కల పల్లి

మా భూమి కుక్కలపల్లి చెరువు పరిధిలో ఉంది. ఈ చెరువులో నీరు పూర్తిస్థాయిలో నిండినట్లయితే రెండు సంవత్సరాలు మాకు పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది. నీవా నది కాలువ నుండి వచ్చే కాలువ నీరు రాకపోవడంతోనే చెరువు ఇప్పటివరకు నిండలేదు. నీవా కాలువ మరమ్మతులు చేసి నీరు నింపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

చెరువుకు జలాలు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం.

- పార్థసారథి, తహశీల్దార్, యాదమరి

100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కుక్కలపల్లి చెరువుకు నీవానది జలాలు వెళ్లేలా ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. అలాగే ఆక్రమణ గురైన చెరువు భూములను కూడా సర్వే చేసి ఆక్రమణ తొలగిస్తాం. పూడిన వంక కాలువల్లో పూడికలు తీయించేలా చర్యలు తీసుకుంటాం.

నేడు ఎల్వీఎం3-ఎం5 ప్రయోగం

శనివారం సాయంత్రం 5.26 గంటల నుంచి ప్రారంభమైన కౌంట్‌డౌన్

ప్రజాశక్తి- సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు ఎల్వీఎం 3-ఎం5 రాకెట్ ద్వారా సిఎంఎస్ 03 సమాచార ఉపగ్రహాన్ని షార్ నుండి ప్రయోగించేందుకు రంగం సిద్ధమైంది. ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్) చైర్మన్ ఈఎస్.పద్మ కుమార్ బందానికి అప్పగించారు. ఆయన ఆధ్వర్యంలో లాంచ్ రిహాల్సర్స్ నిర్వహించి శనివారం సాయంత్రం 5.26 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభించారు. ఇది నిరంతరం 24 గంటలు కొనసాగిన తరువాత 2వ తేదీ ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు 4400 కిలోల బరువు కలిగిన సిఎంఎస్-03 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని మోసుకుని నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగం ప్రారంభమైన అనంతరం 16.09 నిమిషాల్లో పూర్తిచేసి ఉపగ్రహాన్ని నిర్దేశించిన కక్ష్యలోకి ప్రవేశపెడతారు.


ప్రయోగానికి సిద్ధమైన ఎల్వీఎం 3 - ఎం5 రాకెట్

యువతకు దిక్సూచి బిర్సా ముండా: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జాతీయ గౌరవ దివాస్ శనివారం ఘనంగా జరిగింది. బిర్సా ముండా జయంతి, ఇతర గిరిజన స్వాతంత్ర సమరయోధుల సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్‌లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొని బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాము ఘంటం దొర, గాము మల్లు దొర, బోనంగి పాండు పడల్, కుడుముల పెద్దబయ్యన్న, హనుమంతప్ప చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిర్సా ముండా అన్నారు. చిన్న వయస్సు నుంచే బ్రిటీష్ పాలకులు, భూస్వాముల దోపిడీపై పోరాటం చేశారని, ఆయుధాలను కాకుండా నమ్మకాన్ని, ఆత్మస్థైర్యాన్ని, ఆయుధాలుగా చేసుకున్నారని, యువత ఆశయాలు, స్ఫూర్తిని తీసుకోవాలని, యువతకు బిర్సా ముండా ఒక దిక్సూచి అని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ కమిటీ సభ్యులు వి.రాజ్ కుమార్, దేవరాజులు, శంకర్ మాదిగ, ధనశేఖర్, శేషాద్రి, మునుస్వామి, బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ బాష పాల్గొన్నారు.


అమరవీరుల చిత్రపటాలకు నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్

శాశ్వత భవనం కోసం ఎదురుచూపులు..

అద్దె భవనంలోనే బిసి బాలికల వసతి గృహం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గత నాలుగు దశాబ్దాలుగా అద్దె భవనంలోనే బీసీ వసతి గృహం కొనసాగుతోంది. ఈ వసతి గృహంలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 48 మంది బాలికలు ప్రభుత్వ బడిలో విద్యనభ్యసించి వసతి గృహంలో ఉన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా నూతన భవనం మంజూరు కాలేదు దీంతో శాశ్వత భవనం లేక అద్దెభవనంలోనే కొనసాగుతున్నది. మండల కేంద్రంలో గిరిజన సాంఘిక సంక్షేమ శాఖలో 53 మంది బాలికలు వసతిలో ఉన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి వసతి గృహంలోకి వర్షపు నిరంతరం చేరడంతో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భవనంను మరమ్మతులు చేపట్టారు. మండల కేంద్రంలోని గిరిజన సాంఘిక సంక్షేమశాఖ బాలురకు వసతిగృహాలను నిర్మించారు. ఈ భవనానికి సరిపడా విద్యార్థులు వసతి గృహంలో చేరడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ వసతి గృహంలో 43 మంది బాలురు ఉన్నారని, అలాగే ఇన్‌ఛార్జి వార్డెన్‌లతోనే గృహాన్ని నడిపిస్తున్నారని, శాశ్వత వార్డెన్‌ను నియమించాలని, విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ వసతి గృహాల్లో ఉంటున్న ఇన్‌ఛార్జి వార్డెన్లు పలమనేరు, బంగారుపాళ్యంలో ఉంటున్నారని, వారు నిరంతరం లేకపోవడం వలన రోజూ ఏదో ఒక సమస్య వస్తూనే ఉందని, కనుక ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత వార్డెర్లను నియమించాలని విద్యార్థులు కోరుతున్నారు.



జిల్లాను వణికించిన వానలు

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అక్టోబర్ నెలలో కురిసిన ఎడతెరిపి లేని వర్షాలు జిల్లాను వణికించాయి. గత ఏడాది అక్టోబర్ వరకు జిల్లాలో నమోదైన వర్షాపాతంలో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్ మాసానికి 35 శాతం అధిక వర్షాపాతం నమోదు అయ్యింది. మొంథా తుపాన్ ప్రభావం జిల్లాలో పెద్దగా లేనప్పటికీ, ఈ ఏడాది జూలై, అక్టోబర్ మాసాల్లో కురిసిన ఎడతేరిపి లేని వర్షాలకు జిల్లాలోని 32 మండలాలను అతలాకుతలం చేశాయి.

ఈ వర్షాల వలన ఉద్యాన, వాణిజ్య పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. పంట నష్టం అంచనాపై వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలో టమాట, వరి, ఇతర కూరగాలయ పంటలు, పూలతోటలు దెబ్బతిన్నట్లు ఉద్యానవనశాఖ అంచనా వేస్తోంది. అలాగే ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. జిల్లాలో 4వేలకు పైగా ఉన్న మేజర్, మైనర్ చెరువులో 75శాతానికి పైగా నిండాయి. వరదల ఉధృతికి కొన్ని మండలాల్లో చెరువుల సప్లైయ్ ఛానల్స్ దెబ్బతిన్నాయి. రోడ్లు కోతకు గురైయ్యాయి.

జిల్లా కేంద్రమైన చిత్తూరు నీవానది వరద నీటి ఉధృతికి 25 కుటుంబాలకు పూనరావాస కేంద్రంలో 10రోజులకు పైగా ఉండాల్సి వచ్చింది. జిల్లాలోని కొన్ని చోట్లు కల్వర్టులు కొట్టుకుపోయాయి. ఏడతెరిపి లేని వర్షాలతో దినసరి కూలీలు పనులు దొరక్క ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, వీధి విక్రయదార్లు ఇబ్బందులు పడ్డారు. ఏడతెరిపి లేని వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకొనేలా ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని జిల్లాలోని రైతాంగం కోరుకుంటుంది. వర్షాల కారణంగా ఇండ్లు దెబ్బతిన్న వారిని అదుకోవాలి. కోతకు గురైన రోడ్లు, సప్లైయ్ ఛానల్స్, చెరువు ఆనకట్టులను యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజురు చేసి బాగు చేయాలని జిల్లా ప్రజానీకం కోరుతోంది. ఆక్రమణకు గురైన సప్లయ్ ఛానల్స్, చెరువులపై ప్రభుత్వం దృష్టి సారించి ఆక్రమణలను అరికట్టాలని కోరుతున్నారు.

ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్పిఎం కార్మికులు

సిఐటియులో చేరిక



సిఐటియులో చేరిన ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్పిఎం కార్మికులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు డివిజన్ ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్‌పిఎం స్టోర్‌లో పని చేస్తున్న విద్యుత్ కార్మికులు శనివారం సిఐటియులో చేరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ ఎస్పిఎం కార్మికులు యూనియన్‌లో చేరడం అభినందనీయమన్నారు. వీరికి కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఇస్తున్న రోజువారి కూలి అతి తక్కువగా ఇస్తున్నారని అది ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. కార్మిక చట్టాలు ప్రకారం ప్రభుత్వ సెలవులు ఇవ్వడం లేదని, కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిశీలించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కెవి.సూర్య, కార్యదర్శిగా ప్రకాష్, కోశాధికారి సతీష్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి కనికరాజులతో పాటు 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా కేంద్రంలోని చిత్తూరు రైల్వేస్టేషన్లో పబ్లిక్ గ్రీవెన్స్ సమావేశం శనివారం చిత్తూరు రైల్వేస్టేషన్ మేనేజర్ ముత్తుస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఏడిఈఎన్ జి.రమణ రావు, చిత్తూరు ఎస్ఎస్ఈపి డి.మధుసూదనయ్య, డిఆర్‌యుసిసి నెంబర్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాయర్స్ కాలనీ నాయకులు, సిపిఐ నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు రైల్వేస్టేషన్‌లో అన్ని ఎక్ప్రెస్ రైలు చిత్తూరు స్టేషన్లో ఆగాలని, వెంకటాద్రి ఎక్ప్రెస్ 1వ ప్లాట్ఫారం నుండి నడపాలని, ప్రయాణికుల సౌకర్యం కోసం ఎక్స్‌లేటర్, వృద్ధులు, రోగుల కోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. అధికారులు స్పందిస్తూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, లాయర్స్ కాలనీ నాయకులు బాబురెడ్డి, శివరాజ్, భాస్కర్ నాయుడు, శేషాద్రి నాయుడు పాల్గొన్నారు.



యాజమాన్య వేధింపుల వల్లే ఆత్మహత్యాయత్నం

కాలేజీ ఎదుట విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఒత్తిడి కారణంగానే ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న జీడీ నెల్లూరు మండలం సామిరెడ్డిపల్లికి చెందిన నందిని ఆత్మహత్యకు పాల్పడిందంటూ విద్యార్థి సంఘాలు, విద్యార్థిని తల్లిదండ్రులు తులసి రామ్‌రెడ్డి, దీపులతోపాటు బంధువులు శనివారం సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ధర్నా చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటనతో ట్రైనీకలెక్టర్ నరేంద్ర పాడేల్ కళాశాల వద్దకు చేరుకొని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విద్యార్థిని వైద్యఖర్చులను ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం చెల్లించి న్యాయం చేయాలని ఆదేశించారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యాజమాన్యం వేధింపుల వల్లే నందిని ఆత్మహత్యకు యత్నించడంపై ఇంజనీరింగ్ కళాశాల ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఇతర విద్యాసంఘాలు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాలు, నందిని తల్లిదండ్రులు బంధువులు

విద్యార్థి ఘటనపై సమగ్ర విచారణ చేయాలి

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

సీతమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్న నందిని యాజమాన్యం వేధింపుల వల్లే మూడవ అంతస్తు నుంచి దూకిందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి నందిని కి న్యాయం చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులు చదివిస్తున్న సందర్భంలో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా విద్యార్థులపై వేధింపులకు గురిచేయడం సరైంది కాదన్నారు. మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి విద్యార్థినికి ఏం వచ్చిందని తెలిపారు. ఫ్రీ సీట్లు వచ్చినా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్న ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు అన్నిరకాల సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి నందినికి పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా మెరుగుపడేంత వరకు మెడికల్ ఖర్చులే కాకుండా భవిష్యత్తులో కూడా యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు.

5న ఘనంగా ఏపీడబ్ల్యూజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కార్యవర్గం తీర్మానించింది. శనివారం జిల్లా కార్యాలయంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న యూనియన్ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 5వ తేదీ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ వేడుకలు నిర్వహించే దిశగా సమావేశం చర్చించింది. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలకు యూనియన్ శ్రీకారం చుట్టింది. యూనియన్ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. సమావేశానంతరం చిత్తూరు జిల్లా ఉపాధి హామీ చట్టం అంబుడ్స్ మెన్‌గా నియమితులైన ఏపీడబ్ల్యూజేఎఫ్ పూర్వ కన్వీనర్ కడియాల వరదరాజులకు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్ హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు గంగాధరం, ఏపీ బీజేఏ అధ్యక్ష కార్యదర్శులు జయచంద్ర చిన్న, కోశాధికారి కపానందరెడ్డి, ప్రచారకార్యదర్శి దినేష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి యాదవేందర్ రెడ్డి, సీనియర్ యూనియన్ నాయకులు మురళి, మురళీకష్ణ, కుబేద్రన్, సురేందర్ రెడ్డి, బాలసుబ్రమణ్యం విజయ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ప్రకాష్

అర్హులందరికీ పింఛన్లు పంపిణీ


బంగారుపాళ్యంలో..

ప్రజాశక్తి-కుప్పం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం మండలం కంగుంది గ్రామంలో టిడిపి శ్రేణులతో కలిసి మునిరత్నం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ దూలగుట్ట హరిజనవాడలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతరం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. నడుమురు సర్పంచులు ధనశేఖర్, సంతోష్, వీఆర్వో మహేష్ పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: వితంతువులకు పింఛన్ ఆసరా అని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. శనివారం తగువారిపల్లి పంచాయతీలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడు, ఉపసర్పంచ్ లోకనాథం నాయుడు, పంచాయతీ కార్యదర్శి శ్వేత కుమార్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని చెంచుగుడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే థామస్ లబ్ధిదారులకు అందజేశారు. అఅనంతరం గ్రామసభలో మాట్లాడారు. జిల్లాలో కుప్పం తర్వాత రెండో స్థానంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందని అన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలిపారు.

గంగాధర నెల్లూరు: పెనుమూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియజ్ అలీ, టిడిపి జిల్లా టిఎన్‌యుసి అధికార ప్రతినిధి జీవరత్నం శనివారం మండలంలోని తూగుండ్రం పంచాయతీ పలు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని 95 శాతం లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ పూర్తయిందని ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని లకనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నపురం గ్రామానికి చెందిన భార్గవి భర్త సెప్టెంబర్ నెలలో అనారోగ్యంతో మరణించారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదన్న విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు రవిచంద్రగుప్త సింగిల్ విండో బ్యాంక్ డైరెక్టర్ దివాకర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నెలరోజుల్లోనే వితంతు పింఛను అందేలా చర్యలు తీసుకున్నారు.


వెదురుకుప్పంలో..

శిథిల భయం!

- పెచ్చులూడిన స్తంభం..
- కూలేందుకు సిద్ధం
- బయటకు కనిపిస్తున్న కమ్మీలు..
- భయాందోళలో హెల్త్ సెంటర్ సిబ్బంది
- స్పందించాలని స్థానికుల అభ్యర్థన

ప్రజాశక్తి -వెదురుకుప్పం: ఎంతో ఉన్నతాశయంతో స్థానికులు వైద్యం అందించడానికి ఉన్నతాశయంతో ప్రభుత్వం సహాయక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. చుట్టుపక్కల గ్రామాలకు చిన్నపాటి అనారోగ్య సమస్యలు తలెత్తినా ఇక్కడ వీరితో నిర్వహించే వైద్య సిబ్బంది చికిత్స చేయించుకునే వారు. ప్రస్తుతం అక్కడ ఆ భవనం మొత్తం వానకి ఉరుస్తోంది. పై పెచ్చులు ఊడి పడుతుండడంతో సిబ్బంది కూడా బికుబిక్కు మంటూ ఆరుబయటే విధులు నిర్వహించాల్సిన దుస్థితికి చేరుకుంది.

శిథిల భయం!

ముందు భాగంలో ఉన్న స్తంభాలకు ఇనప కమ్మీలు మాత్రమే కనిపిస్తున్నాయి. ఈ భవనం అక్కడక్కడ పాచి పట్టింది. ఏ నిమిషానికి కూలుతుందో తెలియని అయోమయ స్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు.


శిథిలావస్థకు చేరుకున్న సహాయ ఆరోగ్య కేంద్రం



కూలే స్థితికి చేరుకున్న భవన స్తంభాలు

భయాందోళలో హెల్త్ సెంటర్ సిబ్బంది

అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది బిక్కుబిక్కు మంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. పై స్థాయి అధికారులకు ఈ విషయం తీసుకెళ్లామని అక్కడ సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వెంటనే మరమ్మతులు చేయాలి



వెంటనే మరమ్మతులు చేసి ఈ హెల్త్ సెంటర్‌ని ప్రమాదం నుంచి స్థానికులను కాపాడాలి. ఈ వైద్యశాలకు మరమ్మతులు చేయాలి. మా గ్రామస్తులు చుట్టు పక్కల వారు వైద్యం చేయించుకోవాలంటే భయ పడు తున్నారు. సిబ్బంది వర్షాలు పడకుంటే సిబ్బంది ఆరు బయటే విధులు నిర్వహిస్తున్నారు.

- ఆర్కాడు యతీశ్వ ర్ రెడ్డి, పాతగుంట, వెదురుకుప్పం.

విద్యతోనే ఉన్నత జీవితం: ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఎం థామస్

ప్రజాశక్తి -వెదురుకుప్పం: విద్యతోనే మని జీవితం, దేశ చరిత్ర మారుతాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విఎం థామస్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విఎం థామస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కమిటీ ఛైర్మన్ జె మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రూ. 55 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు నేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని, టీచర్లు బాగా విద్యను నేర్పించాలని సూచించారు. విద్యతోనే మనిషి జీవితం, దేశ చరిత్ర మారుతాయన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ స్కూలుకి డైనింగ్ హాలు, క్రీడా మైదానం అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు స్థానికులు పాల్గొన్నారు.

5న చేపల చెరువుల వేలం

ప్రజాశక్తి- (పలమనేరు రూరల్ - గంగవరం): గంగవరం పంచాయతీ పరిధిలోని 20 చెరువులకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పలమనేరు డిఎల్‌పిఒ, డిడివో ఉత్తర్వులు మేరకు ఈ నెల 5వ తేదీ వేలం పాట నిర్వహించాలని గ్రామ పంచాయతీ తీర్మానించింది. సర్పంచ్ గంగులమ్మ శనివారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందు డిపాజిట్ ఐదువేల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు గంగవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

టెట్ పై రివ్యూ పిటిషన్ హామీ పట్ల హర్షం

ప్రజాశక్తి -యాదమరి: టెట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రివ్యూ పిటిషన్ వేస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ హామీ ఇవ్వడంపై యావత్తు ఉపాధ్యాయ లోకం హర్షం వ్యక్తం చేస్తోందని పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ కె కనకాచారి, పిఆర్‌టియు జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ జె.హిమబిందు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొంతకాలంగా ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు కూడా టెట్ రాయాలనే సుప్రీంకోర్టు తీర్పుపై లక్షలాదిమంది ఉపాధ్యాయులు ఆందోళనకు గురయ్యారని, ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం వద్ద నుండి ఇలాంటి హామీ రావడం నిజంగా అభినందనీయమన్నారు. ఆనందం వ్యక్తం చేసిన వారిలో మండల నాయకులు శివప్రసాద్, సురేష్, రెడ్డి, భాస్కర్ రెడ్డి, షకీల్, హరికృష్ణ, ఆనందపిళ్లై, అహ్మద్, సి రమేష్, విశ్వనాథ్, మోహన్ కుమార్, ఫాతీమా ఉన్నిషా వున్నారు.

పర్యవేక్షణ తప్పనిసరి: ఎంపిడివో



ప్రజాశక్తి-పెద్దపంజాణి: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తప్ప కుండా మంచినీటి ట్యాంకుల నిర్వహణపై పర్య వేక్షిం చాలని ఎంపీడీవో బాలాజీ ఆదేశించారు. శనివారం నిడిగుంట, ముదరంపల్లి, అప్పినపల్లి, శంకర్రాయలపేట, పెద్దవెలగటూరు, రాజుపల్లి, మాదనపల్లి గ్రామ పంచాయతీలలో మండల అధికారులు మంచినీటి ట్యాంకులు నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచినీటిని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసి మంచినీటి నాణ్యతను పరీక్షించాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని మంచినీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వర్షాల వల్ల చెరువుల్లో నీటి వల్ల తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పైపులైను లీకేజీలు ఎక్కడైనా వుంటే యుద్ధ ప్రాతిపదికన వాటిని పునరు ద్ధించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా ప్రత్యేకంగా రిజిస్టర్లు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో శారదాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమలత, శంకర్రాయలపేట పంచాయతీ కార్యదర్శి హరిత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా 'విద్యార్థుల పరిచయ కార్యక్రమం'

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థుల పరిచయం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏకాగ్రతతో మనం ఏ పని మొదలు పెట్టినా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నాగరత్నంరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ చదవటం వల్ల విద్యార్థులకు అనేక సదుపాయలు, మార్గాలు వుంటాయన్నారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థాయికి ఎదగడానికి డిగ్రీ చదువు కీలకం అని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, డాక్టరు బెనజోరు, కార్యక్రమ సమన్వయకర్త డా.ఎ. జయశంకర్, రుక్మిణి, వాసు, రాజేష్, కిరణ్. కాటప్పు, జయరాం, మాధవి, మునిశ్వరి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

సర్పంచ్ తల్లి మృతికి సంతాపం

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడుపల్లి మండలం అగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ గోపాల్ తల్లి మృతి చెందారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం సంతాపం తెలిపి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ గోపాల్‌కు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మండల టిడిపి అధ్యక్షులు సుబ్రమణి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ టిఎం బాబు నాయుడు, మాజీ క్లస్టర్ ఇన్‌చార్జ్ హేమంబర్‌గౌడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ కుమార్, ముఖ్య నాయకులు వి సురేష్, పాపన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సంతను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మండల కేంద్రంలో శనివారం నిర్వహిస్తున్న సంతను ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ పరిశీలించారు. పలువురు వ్యాపారుల వద్దకు వెళ్లి 'వ్యాపారం ఎలా వుంది?' అని పలకరించి సంతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడివి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


హైదరాబాద్‌కు ఎంఆర్‌పిఎస్ నేతలు

ప్రజాశక్తి- రామకుప్పం: సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బిఆర్ గవాయ్‌పై నిర్వహించిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు శనివారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఎంపీ ప్రకాష్, కుప్పం కోఇన్‌చార్జ్ పి వెంకటేష్, కుప్పం గౌరవ అధ్యక్షుడు పాపన్న, రామకుప్పం ఇన్‌చార్జ్ గోవింద, జయప్ప, యువసేన పలని, ఎంఎస్‌పి మైనార్టీ అధ్యక్షుడు రియాజ్ మహమ్మద్, శాంతిపురం మండల ఇన్‌చార్జ్ రవీంద్ర, కుప్పం సతీష్ తరలి వెళ్లారు.


టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

టిడిపి గూటికి వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని పంద్యాల మడుగు పంచాయతీ కావలి మడుగు గ్రామా నికి చెందిన వైసిపి కార్య కర్తలు శనివారం టిడిపి లో చేరారు. రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్‌లు వార్డు సభ్యురాలు శ్యామలమ్మ, సామప్ప, శివగామి తదితరులకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు తాము ఆకర్షితులై పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ గంట్లప్ప గౌడు, ఆనంద్ కుమార్, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు గౌడ్, ఉమేష్, బాబు, బాలు పాల్గొన్నారు.



కుప్పం డిగ్రీ కళాశాలలో శిక్షణ

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం డిగ్రీ కళా శా లలో ఐసిటి అకాడమీ సహ కారంతో సియట్ ఫౌండే షన్ ఆధ్వ ర్యంలో వారం రోజుల ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆ కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ తెలిపారు. విద్యార్థులకు బిజినెస్ ప్లానింగ్, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్ మొదలగు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ హరిత శ్రీగమాల విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మరిన్ని విభాగాల్లో నిర్వహించేలా ఐసిటీతో కుప్పం డిగ్రీ కళాశాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డి సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిటి కళాశాల కో ఆర్డినేటర్ బాలకృష్ణ, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం. పార్థిబన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పండి?

- ఎంపీ, ఎమ్మెల్యేలను నిందిస్తే సహించం
- జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి



ప్రజాశక్తి -సోమల: ఎన్నో వేల కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు వైసిపి అధికారంలో ఉండగా చేశామని మీరు అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతున్నా ఇంతవరకు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు బహిరంగంగా తెలపాలని అనవసరంగా ఎంపీ మిధున్ రెడ్డిని, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మాట్లాడుతూ నిందారోపణలు చేస్తే ఊరుకునేది లేదని జెడ్పి మాజీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి హెచ్చరించారు. శనివారం సదుం లో విలేకరుల సమావేశంలో అన్నారు. వర్షాలు పడి సోమల మండలంలో అనేక చోట్ల వంకలు వాగులు పొంగి పొరలి తాత్కాలిక మట్టి వంతెనలు కొట్టుకుపోయాయని అధికారంలో మీరు ఉండగా చేయాల్సిన వంతెన నిర్మాణ పనులను చేయకపోగా ఎంపీ ఎమ్మెల్యేలపై నిందలు వేస్తూ మాట్లాడడం సరికాదన్నారు. మధుసూదన నాయుడు గతంలో వైసిపిలో చేరి ఆ తరువాత తొమ్మిది సంవత్సరాలుగా ఇటువైపు కన్నెత్తి కూడా చూడకుండా నేడు అభివృద్ధి చేసేస్తా అంటూ ప్రగల్భాలు పలుకుతూ మాట్లాడడం చేతగాని తనమే అన్నారు. అధికారంలో ప్రస్తుతం ఉండగా మీరు అభివృద్ధి చేస్తామంటే తాము సహకరిస్తామని ఆవేశంగా మాట్లాడితే నమ్మే పరిస్థితి లేదని వైసిపి నాయకులు అన్నారు. పెద్ద ఉప్పరపల్లి పేటూరు మార్గంలో గార్గేయ నదిపై వంతెన నిర్మాణానికి టెండర్లు పూర్తయి పనులు ప్రారంభిస్తే టిడిపి నాయకులు అడ్డుకొని పనులు నిలిపి వేయించారని, వర్షాలు పూర్తిగా తగ్గి వంక ఉధృతి కూడా శాంతించిందని ఇప్పుడు వంతెన నిర్మాణ పనులు చేసి ప్రజల కు సౌకర్యం చేస్తే తాము కూడా సంతోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి రమేష్ రెడ్డి, ఇమ్రాన్ రాజశేఖర్ ఎం ఎం బాష సుబ్రహ్మణ్యం శ్రీరాములు రమణారెడ్డి పాల్గొన్నారు.

పేదలకు ఉపాధి కల్పించండి

- ఆర్థిక సంవత్సర లక్ష్యాలు పూర్తి చేయండి
- డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్



ప్రజాశక్తి - (చిత్తూరు యాదమరి): గ్రామీణ ప్రాంతాల్లోని జాబ్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి ఉపాధి పనులు కల్పించాలని చిత్తూరు జిల్లా ఉపాధి పథక సంచాలకులు రవికుమార్ తెలిపారు. శనివారం కలెక్టర్ సముదాయంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రోగ్రాం అధికారుల, ఏపీడీల కు సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ఉపాధి హామీకి జిల్లాకు కేటాయించిన లేబర్ బడ్జెట్ లక్ష్యాలను ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలన్నారు. నెల రోజులుగా వర్షాలు పడుతుండడంతో ఉపాధి పనుల సంఖ్య తగ్గిందని ప్రస్తుతం ఉపాధి పనుల సంఖ్య పెంచే విధంగా క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ లో చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు లేబర్ బడ్జెట్ లో 81 లక్షల పని దినాలు చేపట్టారన్నారు. గత సంవత్సరం 2024 నవంబర్ నెల కే 85 లక్షల పని దినాలు పూర్తి చేశామన్నారు. ఈ సంవత్సరం 45 శాతం పనులు చేయడం జరిగింది. ఇంకా 55 శాతం పనులు చేసి లేబర్ బడ్జెట్ పూర్తి చేయాల్సి ఉంది. ఉపాధి హామీ మెటీరియల్ బిల్స్ గతంలో వెండర్ కింద బిల్లు చెల్లిస్తున్నారు ఇకమీదట ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ పేమెంట్స్ చేయాల్సినవన్ని టెండర్ ద్వారా పిలిచి పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కింద పనులు చేసే ఏ పనులు నైనా టెండర్ ద్వారానే ఉపాధి లబ్ధిదారులకు మెటీరియల్స్ ను సరఫరా చేయాల్సి ఉంటుంది. పల్లె పండుగ కింద మంజూరైన గోకులం షెడ్లను వెంటనే పూర్తి పూర్తిచేసే విధంగా జేఈలు టెక్నికల్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లాలోని ఉపాధి హామీ మండల స్థాయి ప్రోగ్రామ్ అధికారులు క్లస్టర్ ఏపీడీలు, జేఈలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నీటి శుద్ధి పరికరం వితరణ



ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండలం నాయనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్, బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్‌వో వాటర్ ప్యూరిఫైయర్‌ను శనివారం అందించారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందివ్వాలని బీసీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను అందజేసినట్లు ట్రస్ట్ వైస్ చైర్మన్ సునీల్ రాజ్ తెలిపారు. లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ వాటర్ తాగడం వల్ల ఎముకల పటిష్టత కోల్పోతామని తద్వారా శారీరక, మానసిక వ్యాధులు వస్తాయని తెలిపారు. మంచి శుభ్రపరచిన నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శివ , వైస్ ప్రెసిడెంట్ సెల్వం , క్లబ్ అడ్మిన్ చరణ్ , సభ్యులు జయరాం నాయుడు , ఏకాంబరం, సతీష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అవతరణ దినోత్సవ సంబరాలు



ప్రజాశక్తి -శాంతిపురం : ఆంధ్ర రాష్ట్ర, కన్నడ రాష్ట్ర అవతరణ దినోత్సవం మండల పరిధిలోని పరమహంస యోగానంద విద్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో అద్భుతంగా తెలుగు కవులు, రాజులు, కన్నడ రాణీమణుల వేషధారణలతో వచ్చి నాటికలు, నాట్యాలతో రెండు రాష్ట్రాల గొప్పదనాన్ని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్, ఆంధ్ర రాష్ట్రం ఎవరి కృషి ఫలితంగా ఏర్పడింది? మన రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతలు, కర్ణాటక గొప్పదనాన్ని చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వారి ఉపన్యాసాల ద్వారా ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల గొప్పదనాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ ఉపాధ్యాయులు కె ప్రతాప్, కె విశ్వనాథ్, కె సంతోష్, కన్నడ శాఖ ఉపాధ్యాయులు ఆర్ సత్యనారాయణ, వి సుధ ఎంతో చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుడ్డా రెడ్డి మృతికి పలువురు నివాళి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం గడ్డూరు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ దేవేంద్ర రెడ్డి పెద్దనాన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డారెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలిసి గ్రామప్రజలు, రాజకీయ నాయకులు, అనుచరులు విచారం వ్యక్తం చేశారు. ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో బుడ్డారెడ్డి టిడిపి గడ్డూరు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సేవలు అందించి గ్రామా భివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన భౌతిక దేహానికి పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి అంతిమ యాత్రలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బుడ్డా రెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి టిడిపి మాజీ అధ్యక్షులు జై కుమార్, ఆయన తనయుడు సాయి గౌడ గౌరప్ప, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డప్ప, ఎం కొత్తూరు సర్పంచ్ చంద్రమౌళి అలియాస్ రాజారెడ్డి, ఆలపల్లి సర్పంచ్ రమణారెడ్డి, బైరెడ్డిపల్లి టిడిపి మండల అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ కదిరప్ప, పలమనేరు పట్టణ మధు వాణి, కాలేజీ కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి, హేమంత్ రెడ్డి, యోగి వేమారెడ్డి, సోమచంద్రారెడ్డి పాల్గొన్నారు.



బుడ్డారెడ్డి భౌతిక దేహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

కలిసికట్టుగా విజయం సాధించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -వెదురుకుప్పం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని ఎమ్మెల్యే విఎం థామస్ పిలుపునిచ్చారు. మండలంలోని చెంచుగుడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే థామస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం తర్వాత రెండో స్థానంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందన్నారు. సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో త్వర లోనే నియోజక వర్గానికి కంపెనీ రాబోతోందని, నియోజక వర్గంలో చాలా మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని ఆయన గుర్తు చేశారు. జనవరి తరువాత రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా, న్యాయబద్ధంగా పనిచేయాలని వారిని ఆదేశించారు. అన్యాయానికి పాల్పడిన ఏ అధికారి అయినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 13వ వార్షికోత్సవం

ప్రజాశక్తి -(పలమనేరు రూరల్- గంగవరం): స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 13వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక నిర్వాహకులు పి తులసినాథం నాయుడు, పుష్ప దంపతులు శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణ ధ్యేయంగా చిత్తూరు జిల్లా గంగవరం సాయి గార్డెన్ సిటీలో 2012 నవంబర్ ఒకటవ తేదీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులైన పి తులసినాథం నాయుడు, పుష్ప దంపతుల ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించారన్నారు. ఆ నాటి నుండి నిరంతర కార్యక్రమాలతో 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని నవంబర్ రెండవ తేదీ ఆదివారం పలమనేరులోని సొంత కళామందిరంలో 13వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంటోందన్నారు. సమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెండు లక్షల పుస్తకాలను పంచిపెట్టామని, సంవత్సరానికి 70 నుంచి 80 కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సంపాదించిందని, ముఖ్యంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పద్యాల పోటీలు, వ్యాసరచన పోటీలు, కథల పోటీ లు లాంటివి నెలకొక కార్యక్రమం నిర్వహిస్తూ ఇప్పటివరకు వేలాదిమంది పిల్లలకు ప్రశంశాపత్రాలు, జ్ఞాపికలు, పుస్తక బహుమతులు అందించామన్నారు. ప్రతివేమన జయంతి సందర్భంగా వంద వేమన పద్యాలు చెప్పగలిగే పిల్లలకు వెయ్యి రూపాయలు నగదు తో పాటు బహుమతులు ఇస్తున్నామని తెలిపారు. కవులు, రచయితలను తరచుగా కార్యక్రమాలు ఏర్పాటు చేసి సత్కరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. వేసవి సెలవులలో పిల్లలకు తెలుగు భాషా, నైతిక విలువలు నేర్పడానికి ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. 50 లక్షల రూపాయల విలువైన సొంత కళామందిరాన్ని నిర్మించుకున్నామని, అవధానాలు, కవి సమ్మేళనాలు ప్రముఖ కవులు, రచయితల జయంతులు, వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ తమ సొంత నిధులతోనే చేస్తున్నామని తెలిపారు. నేడు ఆదివారం 13వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

క్రైం న్యూస్

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తగ్గువారి పల్లిలో శనివారం చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసులు కథనం మేరకు తగ్గువారి పల్లికి చెందిన అరుణ్ కుమార్ భార్య సుమతి (30) ఐదు ఏళ్ల క్రితం కులాంతర వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా కుటుంబంలో కలహాలు రావడంతో శుక్రవారం రాత్రి ఇంట్లోనే కొక్కికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బంగారుపాళెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బస్సు, కారు ఢీ

నలుగురికి స్వల్ప గాయాలు



ప్రజాశక్తి -విజయపురం (నగరి): బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో నలుగురు స్వల్ప గాయాలతో బయట పడిన సంఘటన మండలంలోని రామాపురం వద్ద బస్సు ఢీకొంది. నగరి కేవీకే మైదానంలో నిర్వహించే ఎన్‌జీఓ క్రీడల్లో పాల్గొనేందుకు శనివారం కార్వేటినగరం నుంచి వస్తున్న క్రీడాకారులు, పీటీ మాస్టర్ ప్రయాణించే కారును బస్సు ఢీకొంది. కారు నుజ్జయింది. అయితే అదృష్టవశాత్తు కారులో ఏర్‌బ్యాగ్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో వారు బయటపడ్డారు. వారికి స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత అందించారు. ఇరుకు రోడ్డులో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీని అకస్మాత్తుగా గమనించిన కారు డ్రైవర్ ఉన్నపలంగా కారును ఆపడంతో వెనువైపు వేగంగా వస్తున్న తమిళనాడు బస్సు కారును వెనుకవైపు నుంచి ఢీకొంది దీంతో కారు నుజ్జయింది. భద్రతా చర్యలు చేపట్టక పోవడమే ఈ ప్రమాదానికి కారణమైందని స్థానికులు తెలుపుతున్నారు.

టెంపో అపహరణ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని కంభం పల్లి పంచాయతీ పరిధిలో దాసరపల్లి లో వుంటున్న కే జయరాం కుమారుడు బాలాజీ రామాపురం క్రాస్ సమీపంలో కోళ్ల ఫారంలో వుంచిన సుమారు నాలుగు లక్షల 50వేల రూపాయల విలువ చేసే టెంపోను గుర్తు తెలియని దుండగలు గత నెల 30వ తేదీ అపహరించారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనిపై స్థానికులను విచారించగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో ములభాగల్ వైపు టెంపోను తీసుకెళ్లారని తెలిపారు. వెంటనే పరిశీలించగా అప్పటికే పరారయ్యారని గుర్తించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . స్పందించిన ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదం

ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి -విజయపురం (నగరి): మండలంలోని వీకేఆర్ పురం గ్రామం వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో సతీష్‌కుమార్ (22) మహేష్ (21)లకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు మద్యం మత్తులో ద్విచక్రవాహనం నడుపుతూ వచ్చిన యువకులు అదుపు తప్పి ముందుగా వెళుతున్న వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వారిని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇద్దరికీ కాలి ఎముక విరిగి తీవ్రగాయం కావడంతో వారిని తిరువళ్లూరు జీహెచ్‌కు తరలించారు. కాగా ఇద్దరూ తమిళనాడు తిరువళ్లూరుకు చెందినవారు వాహనంలో నగరివైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి



ప్రజాశక్తి- కార్వేటినగరం: అవినీతి నిర్మూలనకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమగ్రత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం ట్రైనీ ఎస్ఐ రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనంజయరెడ్డి, కళాశాల సిబ్బంది, ఎఎస్ఐ గోవిందస్వామి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

వ్యాసరచనలో విద్యార్థినికి ప్రశంసాపత్రం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం లో భాగంగా జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీలలో గంగాధర నెల్లూరు మండలం ఎట్టేరిలోని శ్రీ బానోదయ స్కూల్ విద్యార్థిని జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రశంసా పత్రాన్ని గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థిని ఎం. హసినిశ్రీ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో లైంగిక వేధింపుల నివారణ, బాలికల రక్షణ అంశం పై వ్యాసరచన పోటీలు నందు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చేతుల మీదుగా హసినిశ్రీ అందుకున్నారు. స్కూల్ కు గుర్తింపు తెచ్చిన విద్యార్థిని కరస్పాండెంట్, పలువురు టీచర్ లు అభినందించారు.

96 శాతం పింఛన్ల పంపిణీ : కమిషనర్

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు మున్సిపాల్టీ పరిధిలో పింఛన్ల పంపిణీ తొంబై ఆరుశాతం పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి శనివారం తెలిపారు. ఈ నెల మొత్తం 4517కు 4356 మంది లబ్ధిదారులకు 96.44 శాతంతో పెన్షన్ పంపిణీ పూర్తి చేశామని తెలిపారు.

సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలి

టిడిపి కార్యకర్తలకు నేతల పిలుపు

ప్రజాశక్తి-రామకుప్పం: కూటమి ప్రభుత్వం నేతృత్వం లో అభివృద్ధి పరుగులు పెడుతోందని, గ్రామాల్లో కార్యకర్తలు అధికారులు, నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామాల్లో అభివృద్ధి కృషి చేయాలని టిడిపి నేతలు మునస్వామి, పత్రా నారాయణ, వెంకటరమణ, ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం లోని వీర్ణమల, ముద్దనపల్లి, పెద్దూరు, నానియాల తాండ, నారాయణ పురం తండా, చిక్కపల్లి తండా, పెద్ద తండా, గుట్టూరు తండా పంచాయతీలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,యూనిట్ ఇన్చార్ లు కార్యకర్తల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నరసింహులు, సీతాపతి, చిన్ని కృష్ణ ,రామ్మూర్తి, చలపతి, కృష్ణ నాయక్, గుర్రప్ప, వెంకట్రామే గౌడు, విశ్వనాథ్, రఫీ,మనోహర్, లోకేష్, భూపతి, రఘు,రవి రెడ్డి, కామరాజ్ నాయక్, జేయి పాల్గొన్నారు.